
ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

☆☆☆☆ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

సంపుటి 340 | విజయవాడ, జూన్ 15, 1977 బుధవారం | 16 పేజీలు 50 పైసలు

12362



581, శాలాయంబీర్, సికింద్రాబాద్-1 • 4-4-8/1 సుల్తాన్‌బజార్, హైదరాబాద్-1

"ఎం" లో మహాకాయుడు

వెహరాన్, జూన్ 14— వెహరాన్ జంతు ప్రదర్శనశాలలో అందరినీ ఆకర్షిస్తున్నది జంతువు కాదు ఒక మనిషే.

అయితే ఆ మహాకాయుడు రెండుమీటర్ల 20 సెంటిమీటర్ల ఎత్తు, 220 కిలోల బరువు కలిగి వున్నాడు.

వారానికి రోజుకు 30 డాలర్ల వరకు ఇస్తున్నారు. అతడు రోజుకు అయిదు కిలోల మాంసం, 15 పౌనుల రొట్టెలు, పది కిలోల పళ్లాలు భుజిస్తాడు.

పది రాష్ట్రాలలో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో అసెంబ్లీ ఎన్నికలు ముగింపు: ఓట్ల లెక్కింపు మొదలు



ఢిల్లీలో ఒక యువతి ఓటుచేస్తున్న దృశ్యం

వర్షాన్ని లెక్కచేయక ఓటుచేయవచ్చిన 90 ఏళ్ల అంధ స్త్రీ

ఎర్రాడ, జూన్ 14 — వర్షం పడుతున్నా లెక్కచేయకుండా 90 సంవత్సరాల అంధ స్త్రీ నేటి ఉదయమే దక్షిణ మద్రాసులోని ఒక పోలింగ్ కేంద్రానికి ఓటు చేయడానికి వచ్చింది.

పోలీసు ఒక అభ్యర్థి అమె కోసం ప్రైవేట్ రిక్షా తీసుకువస్తే "నేను ప్రభుత్వానికి లొంగను" అని అంటూ అమె మందివలలోని మరికొంతమంది విద్యావంతులైన మంత్రుల సహాయంతో గృహం మంది నడిచివచ్చింది. అమె మనుమరాలు ఒక గొడుగు పట్టింది. అమెను తీసుకువచ్చింది.

లోకంతీరు



"ఏం అబ్బాయి ఫస్ట్ క్లాసులో పాసయ్యాడంటి!"

"అవునండి. ఈ సంవత్సరం చాలామంది ఫస్ట్ క్లాసులో ప్యాసయ్యారట. పేపర్లు అప్పట్ అయ్యాయట!

న్యూఢిల్లీ, జూన్ 14— పది రాష్ట్రాలలోను, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో అసెంబ్లీలకు ఎన్నికలు నేడు పూర్తయ్యాయి. నాలుగు రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో మొత్తం 491 నియోజకవర్గాలలో నేడు తుది పుట్టం పోలింగ్ జరిగింది.

ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో నేటి ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది నేటి పాయంత్రం 4-30 గంటలకు చివరి పుట్టం పోలింగ్ సమాప్తమౌతుంది. అప్పుడు ఎన్నికల మొదటి ఫలితాలు తెలుస్తాయి.

ఎది రాష్ట్రాలమంది, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలమంది నేటి రాత్రికి వెయ్యిపైగా అసెంబ్లీ స్థానాల ఫలితాలు ప్రకటితం కాగలవని భావిస్తున్నారు. మిగిలిన ఫలితాలు అధికభాగం రేపు వెల్లడి అవుతాయి.

ఇదివరకే 1,751 అసెంబ్లీ స్థానాలకు, ఢిల్లీ మెట్రో పాలిటన్ కౌన్సిల్‌లోని 56 స్థానాలకు పోలింగు పూర్తయింది.

ఢిల్లీ మెట్రో పాలిటన్ కౌన్సిల్‌లోని 56 నియోజకవర్గాలలో నేటి ఉదయం 7-30 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది.

మొత్తం 28 ప్రదేశాలలో ఓట్ల లెక్కింపు కొంతియంతంగా కొనసాగుతున్నట్లు ఎలక్షన్ ఆఫీసు ప్రతినిధి ఒకరు చెప్పారు మొత్తం ఫలితాలు నేటి సాయంత్రం 4-30 గంటలకే తెలుస్తాయని అనుకొంటున్నారు.

తలకత్తాలో

కలకత్తా, జూన్ 14— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో నేడు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. జూన్ 11వ తేదీన 156 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. అందులో 98 నియోజకవర్గాలలో నేడు ఓట్ల లెక్కింపు జరుగుతున్నది.

మొత్తం 294 నియోజకవర్గాలలో 293కు సంబంధించిన పోలు లెక్కింపు అయిదు రోజులపాటు జరుగుతుంది. నేడు 98స్థానాల ఫలితాలు వెల్లడి అవుతాయి. రేపు 82, జూన్ 16వ తేదీన 73, జూన్ 17వ తేదీన 67, జూన్ 18వ తేదీన ఎనిమిది స్థానాల ఫలితాలు ప్రకటింపబడతాయి.

ఇండిపెండెంట్ అభ్యర్థి మృతి కారణంగా పురూలియా జిల్లాలోని అర్జా నియోజకవర్గంలో పోలింగ్ ఆగిపోయింది.

భువనేశ్వర్‌లో

భువనేశ్వర్, జూన్ 14— ఒరిస్సాలోని మొత్తం 147 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎనభై అయిదింటికి సంబంధించిన ఓట్ల లెక్కింపు నేటి ఉదయం ఎనిమిది గంటలకు మొదలైంది. ఫలితాలు నేటి పాయంత్రం 4-30 గంటలకు తెలుస్తాయి.

మిగిలిన నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.

రాజస్థాన్‌లో

జైపూర్, జూన్ 14 — రాజస్థాన్ అసెంబ్లీలోని మొత్తం 199 స్థానాలలో నేటి ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. మొత్తం ఫలితాలు నేటి రాత్రికే ప్రకటితంకావచ్చు.

బీహార్‌లో

పాట్నా, జూన్ 14— బీహార్‌లోని 324 అసెంబ్లీ నియోజకవర్గాలలో ముప్పైయి తొమ్మిదింటలో ఓట్ల లెక్కింపు నేటి ఉదయం ప్రారంభమైంది.

ఈ స్థానాల ఫలితాలు నేటి సాయంత్రం వెల్లడి అవుతాయని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శ్రీ యు.ఎన్. రాయ్ చెప్పారు.

మద్రాసులో

మద్రాసు, జూన్ 14— తమిళనాడులో నేడు మొత్తం 120 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఈ నియోజకవర్గాలలో ఆదివారంనాడు పోలింగ్ పూర్తయింది.

లోపలి పేజీలలో

టెన్త్ క్లాస్ పరీక్షా ఫలితాలు

ఆనంద్ డ్రైవరుకు జామీను నిరాకరణ

న్యూఢిల్లీ జూన్ 14 — పంజాబ్ గాంధీ మాజీ కార్యదర్శి కర్నల్ ఆనంద్ డ్రైవర్ గురుదేవ్‌సింగ్‌కు జామీను మంజూరుచేయడానికి అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ జి. ఆర్. బూద్ర నేడు నిరాకరించాడు.

కర్నల్ ఆనంద్ హత్యకేసు ఇప్పుడు దర్యాప్తు దశలో వున్నందున జామీను ఇవ్వడానికి వీలు లేదని సెషన్స్ జడ్జి అన్నారు. కర్నల్ ఆనంద్‌హత్యకి కారణమైన ఆయుధాన్ని హత్యా ప్రదేశంనుంచి తొలగించినట్లు గురుదేవ్‌సింగ్‌పై అరోపణ జరిగింది.

మద్రాసు రేవు కార్మికులకు అదనపు మొత్తం

మద్రాసు, జూన్ 14— బోనస్‌కు మూడుగా 1976-77 సంవత్సరానికి జీతంలో 8.33 శాతం మొత్తాన్ని మద్రాసు రేవు కార్మికులకు చెల్లించడానికి ఒప్పందం తుది రింది.

మద్రాసు రేవు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి విన్న ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

డి ఎం.కె. కార్యకర్తలకు, అన్నా డి. ఎం.కె. కార్యకర్తలకు మధ్య చెట్లాట్లో జరిగిన ఒక కొట్లాటలో ఒకరు గాయపడినట్టు మద్రాసు వార్త.

పూర్వపు హైకోర్టులకు తిరిగి బదిలీకై ఏడుగురు జడ్జీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14 — అత్యయిక స్థితి సమయంలో ఒక హైకోర్టు నుంచి మరొక హైకోర్టుకు బదిలీ అయిన న్యాయమూర్తులలో ఏడుగురు ఇదివరకటి హైకోర్టులకే తమను తిరిగి బదిలీ చేయవలసిందిగా కోరారు.

కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ శాంతి భూషణ్ స్థానే ప్రస్తుతం న్యాయశాఖను నిర్వహిస్తున్న శ్రీ హెచ్. ఆర్. భరద్వాజ్‌కు సమర్పించిన విజ్ఞాపనలో ఈ అభ్యర్థన చేశారు.

ఈ విషయాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ దృష్టికి తీసుకువెళ్తామని భరద్వాజ్ చెప్పారు.

గాడిదలతో దూరేగింపు

బెంగుళూరు, జూన్ 14—దరిద్ర దేవత గుడ్డడం ఆచారమట్టారావి. ఆక్రమ లాభాలు, కల్తీ చర్యలు జరుపుతున్న వర్తకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కన్నడ పత్రికలలో ఒక అపూర్వమైన ఊరేగింపు జరిగింది.

ఈ వినూత్న నాయకుడు శ్రీ వడవ్ నగరాజుతోపాటు 68 మందిని అరెస్టుచేసి, ఆ తదుపరి వదలివేశారు.

పదవతరగతి పరీక్షా ఫలితాలు

మూడు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో నూటికి నూరుశాతం కృతార్థులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— గతమార్చి, ఏప్రిల్ నెలలలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మూడు రెసిడెన్షియల్ పాఠశాలల ఫలితాలు ప్రోత్సాహకరంగా, అభినందనీయంగా వున్నాయి.

ఆ మూడు పాఠశాలల నుంచి మొత్తం 271 మంది విద్యార్థులలో 269 మంది ప్రథమ శ్రేణిలోనూ, ఒకరు మాత్రం ద్వితీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులు కావడం విశేషం.

కొడికొండ రెసిడెన్షియల్ పాఠశాల నుంచి 80 మంది హాజరుకాగా 89 మంది ప్రథమ శ్రేణిలోనూ, ఒకరు ద్వితీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులయ్యారు.

మొదటి ఎనిమిదిస్థానాలు ఈ పాఠశాల విద్యార్థులకే లభించాయి.

ఆదే విధంగా పరిటాల్ పాఠశాలనుంచి హాజరైన 101 మంది, కొండగణమళ్ళి పాఠశాలనుంచి హాజరైన 60 మంది నూటికి నూరుశాతం ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారు.

మొత్తం ఉత్తీర్ణులలో ప్రథమ శ్రేణిలో మొదటి పది స్థానాలలో ఎనిమిది స్థానాలు రెసిడెన్షియల్ పాఠశాలలకు వచ్చాయి.

కొడికొండ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన శ్రీ పై.వి.వి. రాజున (69747) 600 మార్కులకు 546 మార్కులతో శ్రీ వి. వి. బ్రహ్మానందం (68736) 537 మార్కులు తెచ్చుకొని వరుసగా ఫస్ట్‌రాంక్, సెకండ్‌రాంక్ తెచ్చుకొన్నారు. వీరికిరాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ, రజిత పతకాలు బహూకరించడం జరుగుతుంది.

మొదటి పది స్థానాలలో ఈసారి బాలికలు లేకపోవడం విశేషం.

రాష్ట్రం మొత్తంమీద 8,450 పాఠశాలల నుంచి ఎనిమిదవ తరగతి పరీక్షకు హాజరుకాగా 49 పాఠశాలల నుంచి నూటికి నూరు శాతం ఏకీకరణ ఉత్తీర్ణులయ్యారు.

తమిళనాడులో 114 నియోజకవర్గాలలో పోలింగ్

మద్రాసు, జూన్ 14— 234 మంది సభ్యులున్న తమిళనాడు శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో నేడు తుది ఘట్టం 114 నియోజకవర్గాలలో పోలింగ్ ప్రారంభమైంది. మద్రాసు నగరంతో సహా 15 జిల్లాలలో నేడు పోలింగ్ జరుగుతుంది. ఓటింగ్ ప్రారంభమైన తొలి గంటలలో పందికోడిగా సాగినా, ఒక గంట తరువాత పోలింగ్ కేంద్రాలకు అధిక సంఖ్యలో ఓటర్లు రావడం మొదలు పెట్టారు.

మద్రాసు నగరంలోగల 14 నియోజకవర్గాల ప్రాంతాలలో విన్న రాత్రి అంతా వానపడింది. నేటి ఉదయం కూడా జల్లులు పడుతుండడం ఎలన ఓటర్లు మొట్టమొదట్లో పోలింగ్ కేంద్రాలకు రాలేదు. వర్షపు జల్లు తగ్గిన తరువాత ఓటర్లు చకచకారాసాగారు. అనేక నియోజకవర్గాలలో పురుషుల కంటె స్త్రీలే ఎక్కువ సంఖ్యలో వున్నారు, అయితేజిల్లాలలోమటుకుఇందుకు విన్నంగా ఉదయం మునుపుగా వున్నప్పటికీ ఓటర్లు అవిన్న పోలింగ్ కేంద్రాల ముందు బారులుతీర్చి నిలబడ్డారు.

ఈ నియోజకవర్గం నుంచి 32 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పాండిచ్చేరి

పాండిచ్చేరి, జూన్ 14— పాండిచ్చేరిలో నేటి ఉదయం వర్షపు జల్లు పడుతుండగానే పోలింగ్ సంగకోడిగా ప్రారంభమైంది. విన్న రాత్రి అంతా ఇక్కడ దోడిన వర్షం కురిసింది. నేడు పోలింగ్ ప్రారంభమైనప్పుడు కొన్ని కేంద్రాలలో ఆసలు ఓటర్లు కనిపించనే లేదు. నేటి మధ్యాహ్నం వరకు 42 శాతం ఓట్లు పోలయ్యాయని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల మొదటి ఫలితాల ప్రకటన

కాంగ్రెసుకు 1, జనతాకు రెండు లభ్యం: మాజీ ముఖ్యమంత్రిపై జనతా ఆధిక్యత

భోపాల్, జూన్ 14 — మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఏప్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వీరేంద్ర కుమార్ సింగ్ బహుముఖపు పోటీలో తన సమీప జనతా పార్టీ ప్రత్యర్థి శ్రీ విష్ణుదత్తన్‌ను 3 557 ఓట్ల మెజారిటీతో ఓడించాడు.

కాంగ్రెసు తన స్థానాన్ని తిరిగి గెల్చుకున్నది.

బైహార్ షెడ్యూల్డ్ జాతుల నియోజకవర్గంనుంచి జనతా అభ్యర్థి డాక్టర్ ఎస్. ఎస్. నేతమ్ చతుర్ముఖపు పోటీలో తన సమీప ఇండిపెండెంట్ ప్రత్యర్థి శ్రీ బైరాగిసింగ్‌ను 289 ఓట్ల తేడాతో ఓడించారు. జనతా ఈ స్థానాన్ని తిరిగి సంపాదించింది.

మూడు గంటలవరకు జరిగిన ఓట్లలెక్కింపులో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ వివాన్ దివాన్ కంటే ఏడువేల ఓట్లు తక్కువలో వున్నాడు.

పాల్ నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థి శ్రీ శివప్రసాద్ ఎన్నికైనారు, ఈయన తన సమీప కాంగ్రెసు ప్రత్యర్థి శ్రీ దేవ్‌పాయి మారవిని 9,806 ఓట్ల మెజారిటీతో ఓడించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్ ని. ఓట్ల లెక్కింపులో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ పివాన్ దివాన్ కంటే ఎడుపేల ఓట్లు తక్కువలో వున్నాడు.

రాజ్‌ఘర్ నియోజకవర్గంలో నేటిసాయంత్రం కాంగ్రెసు కోల్పోయింది.

హర్యానాలో జనతా పార్టీ విజయాలు

చండీఘడ్, జూన్ 14— హర్యానాలో జనతా పార్టీ తిరుగులేని అభ్యర్థి శ్రీ దేవీలాల్ (ఇం) మొట్టాడాన్ నియోజకవర్గం నుంచి 18000 ఓట్లతో విజయం పొందాడు. జనతా పార్టీకి చెందిన మరొక తిరుగు

హర్యానా

మొత్తం స్థానాలు	90
ప్రకటించిన ఫలితాలు	6
జనతాపార్టీ	5
ఇండిపెండెంట్	1

లేని అభ్యర్థి శ్రీ హరిదర్శనీలాల్ (ఇం) 387 ఓట్ల తేడాతో గుడ్లి నియోజకవర్గంలో విజయం పొందినారు.

మాజీ స్పీకర్ విజయం

బేరి నియోజకవర్గంలో మాజీ స్పీకర్, జనతా అభ్యర్థి అయిన శ్రీ లాలూరామ్ 8984 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

మాజీ మంత్రికి డీపాజిట్ గల్లంతు

హనుమంతుర నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థి శ్రీ పంతంకుమార్ 7762ఓట్ల తేడాతో విజయం సాధించాడు.

ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన మాజీ ఎనిమిదో మంత్రి శ్రీ మారుసింగ్ (కాం) డీపాజిట్ పొగొట్టుకున్నారు.

అందాలా కంటోన్మెంట్

అంబాలా కంటోన్మెంట్ నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థి శ్రీమతి సుక్నా స్వాతంత్ర్య 8000 పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఢిల్లీ రేంజి డి.ఐ.జి.గా శ్రీ పై. రాజ్‌పాల్

న్యూఢిల్లీ, జూన్ 14— సి. ఆర్. పి. ఎఫ్. లో వున్న శ్రీ పై. రాజ్‌పాల్ ఢిల్లీ రేంజికి డి. ఐ. జి. గా నియమితులైనట్లు అధికారవర్గాల వారి ద్వారా తెలియవచ్చింది.

శ్రీ రాజ్‌పాల్ ఇప్పుడు ఢిల్లీ రేంజి డి. ఐ. జి. గా వ్యవహరిస్తున్న శ్రీ జి. ఎస్. సందిర్ వద్ద నుంచి అధికార బాధ్యతలను స్వీకరిస్తారు.

పోలీసు కస్టడీలో అదృశ్యమైన తన మనుమని ఆచూకీకై వృద్ధురాలి ఆవేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 14— పోలీసు కస్టడీలో వుండగా, ఆచూకి తెలియకుండా పోయిన మరొక ఇంజనీరింగ్ విద్యార్థి విషాద కథ నేడు వెలుగులోకి వచ్చింది. తన మనుమడు కొండపల్లి చంద్రశేఖర రెడ్డిని పోలీసులు తీసుకు వెళ్ళారని అతడ్ని అత్యాచారం చేసుకున్నట్టు తనను నమ్మించి పోలీసులు వివరాలు తెలుసుకొన్నారని ఇక్కడి నవోదయ కాలనీకి చెందిన శ్రీమతి ఎ. అంజమ్మ కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు పంపుకున్న వినతిపత్రంలో వివరించింది.

ఎదో ఒక రోజు తన మనుమడు తిరిగి వచ్చి 75 ఏళ్ళ వృద్ధాప్యంలో తనను ఆదుకుంటాడని ఆత్రంతో ఎదురుచూస్తున్నానని, తన మనుమడి అదృశ్యం గురించి పనుగ్రంగా దర్యాప్తు చేయించి న్యాయం చేయవలసిందిగా అమె కేంద్ర మంత్రిని అభ్యర్థించింది. వినతి పత్రం కాపీలను శ్రీ సి ఎం, తార్కుండేకులకూ పంపింది.

తన మనుమని పోలీసులు హింసించి తండ్రిగారని అమె ఆ వినతి పత్రంలో పేర్కొనడంచేసింది. ప్రముఖ నక్సలైట్ నాయకుడు. ఇటీవలనే వాషింగ్టన్‌లో ఎన్‌కౌంటర్ శ్రీ కొండపల్లి సీతారామయ్యకు అదృశ్యమైపోయిన చంద్రశేఖర రెడ్డి సొంత కుమారుడు.

ఈ సంఘటనను శ్రీమతి అంజమ్మ వినతి పత్రంలో ఈ క్రింది విధంగా వివరించింది.

'చందు'గా అందరికీ తెలిసిన కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతుండేవాడు. నక్సలైట్ ఉద్యమం ఉధృతంగా వున్న రోజులలో అతడు దాని ప్రభావానికి లోనయ్యాడు. చదువుకు స్వస్తి పలికి ఆంధ్రాదాదు జిల్లాలలో తన వ్యవహారాలకి వెళ్ళిపోయాడు.

1969 లో ఒకరోజు ఉదయాన పోలీసులు వచ్చి అతడ్ని తీసుకు వెళ్ళారు. ఆయితే కోర్టులో బెటీషన్ ఎదోవిధంగా దాయిల్ చేస్తాడు.

తీవ్ర స్వభావం కల ఏ సంఘటన జరిగినా పోలీసులు హోటల్ అత్మహత్య చేసుకున్నట్లు వారు చెప్పారు.

దానికి సాక్ష్యంగా, కొన్నాళ్ళ తర్వాత ఒక మృతదేహాన్ని పోలీసులు, బట్టలు, చెన్నుడను. అత్మహత్య చేసుకున్నట్లు ప్రకటన చీటీని అమెకు చూపారు. అయితే ఇవేవీ తన మనుమనివి కావని అమెకు తెలిసిపోయింది. చందు చేతిపై వున్న పల్లి పీతారామయ్యకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వనందినందిగా పోలీసులు అతడిని కోరారు. పోలీసుల ఒత్తిడికి చంద్రశేఖర రెడ్డి లొంగలేదు.

విజయవాడకు మకాం మార్చి అమ్మమ్మతో వుంటూ వచ్చాడు. ధ్రువీకరణ పత్రాలు ఉద్యోగం చేస్తూ రాజకీయాలకు దూరంగా వున్నాడు. ఆయితే పోలీసులు అతడిని ప్రశాంతంగా బ్రతకనివ్వలేదు. ప్రతిరోజు ఎదో ఒక సమయంలో రావడం, అప్పుడప్పుడు తీసుకువెళ్ళి కొన్ని గంటలపాటు వుంచుకోవడం, పాడిగా పుండివలసిందిగా ఒత్తిడి చేయడం జరుగుతూ వచ్చింది.

తాము చెప్పినట్లు వినకపోతే ఎదో ఒక కేసులో ముద్దాయిగా ఇరికించగలమని బెదిరించారు. ఒకసారి బలవంతంగా పోలీసు వ్యానులో ఎక్కించుకుని పాస్‌పోర్ట్ పురం తీసుకువెళ్ళారు. అదే విధంగా మరొకసారి రైలులో తీసుకువెళ్ళారు.

1972 జూన్ 9 వ తేదీన, బాయ పార్వతీపురంలో కోడిపందా హాడవ కావడానికి ఒకటి రెండు రోజులలో వెళ్ళాలని వస్తుండగా చంద్రశేఖర్ రెడ్డి తన అమ్మమ్మతో అన్నాడు. ఆ విధంగానే 10 వ తేదీన పోలీసులు వచ్చారు. వారితో కలిసి వెళ్ళాడు. అంతే, మరి తిరిగి రాలేదు. ఆప్పటినుంచి రోజు వస్తూపోతూవున్న పోలీసులు అతడిని వ్యవహారానికి వెళ్ళిపోయాడు.

1961 లో ఒకరోజు ఉదయాన పోలీసులు వచ్చి అతడ్ని తీసుకు వెళ్ళారు. ఆయితే కోర్టులో బెటీషన్ ఎదోవిధంగా జయప్రదం చేస్తాడు.

బెంగాల్, బీహార్, యు. పి. రాష్ట్రాలలో పోలింగ్ తుదిఘట్టం ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 14— బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో పోలింగు తుది ఘట్టం నేటి ఉదయం ప్రారంభమైనది.

బీహార్‌లో మూడవ దశపోలింగు జరుగుతున్న మిగిలిన 280 నియోజకవర్గాలలో పోలింగు నేటి ఉదయం ప్రారంభమైనది.

ఆమ్ని నియోజకవర్గాలలో ప్రశాంతంగా పోలింగు జరుగుతున్నట్లు ఎన్నికల ప్రధానాధికారి శ్రీ డి. ఎస్. రాయ్ నేటి మధ్యాహ్నం పాట్నాలో ప్రకటించారు.

పాట్నా పెంట్రల్ నియోజకవర్గంలో పెక్కు పోలింగ్ కేంద్రాలవద్ద పోలింగ్ ప్రారంభం కావడానికి చాలాసేపు ముందు నుంచే ఓటర్లు బారులుతీర్చి నిలబడ్డారు.

ఈ నియోజకవర్గం నుంచి 32 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

యుపిలోపూరీలో నేటి ఉదయం వర్షం పడుస్తున్నా పోలింగు కేంద్రాలవద్ద బారీ క్యూలు ఏర్పడినట్లు జనతా పార్టీ వర్గాలవారు తెలిపారు.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్‌లో రెండవ, చివరి ఘట్టం పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమైనది.

తొమ్మిది జిల్లాలలోని 198 నియోజకవర్గాలలో నేడు పోలింగ్ జరుగుతున్నది. 796 మంది అభ్యర్థులు పోటీచేస్తున్న ఈ నియోజకవర్గాలలో 119 లక్షల మంది ఓటర్లు వున్నారు.

ఈ నియోజకవర్గాలలో పోలింగే కాక మిగిలినచోట్ల ఓట్ల లెక్కింపుకూడా జరుగుతున్నదని ఎన్నికల ప్రధానాధికారి నేటి మధ్యాహ్నం కలకత్తాలో ప్రకటించాడు. అవాంఛనీయ సంఘటన లేవీ ఇంతవరకు జరగలేదని అయన అన్నాడు.

ఉత్తర ప్రదేశ్

దేశంలోకెల్లా పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో 42 జిల్లాలలో 100 నియోజకవర్గాలు నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమైనది. ఈ రాష్ట్రంలో మొత్తం 425 నియోజకవర్గాలు నేడు చివరి ఘట్టం పోలింగ్ జరుగుతున్నది.

నేడు పోలింగ్ జరుగుతున్న నియోజకవర్గాలలో 767 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

బొంబాయిలో భారీవర్షం

బొంబాయి, జూన్ 14— బొంబాయి నగరంలోను, శివార్ల ప్రాంతంలోను నేటి ఉదయం రెండు గంటలపాటు ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది.

కొలాబా వాతావరణ పరిశోధనాలయం ప్రకటన ప్రకారం బొంబాయిలో నేటి ఉదయం 8 30 గంటలకు ముగిసిన 24 గంటల కాలంలో 6 3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శివార్ల ప్రాంతంలో 10 8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అనుచిత ప్రవర్తన

లండన్‌లో భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి సభలో నక్సలైట్లు అల్లరి చేశారన్న వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది, విచారం కలిగిస్తుంది.

లండన్‌లో నూ డా నక్సలైట్లు వున్నారా ఆక్కడ వారు ఏమి చేస్తున్నారా అని ఆశ్చర్యం.

ఈనాడు స్వదేశంలో అధిక సంఖ్యాకుల ప్రేమ గౌరవాలకు పాత్రుడైన వ్యక్తి శ్రీ మొరార్జీదేశాయి. భారత ప్రధానిగానే కాక, ఇండియాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పోరాడిన వ్యక్తిగా విదేశాలవారు కూడా ఆయనను ఎంతగానో గౌరవిస్తున్నారు. అట్టి వ్యక్తిని ఒక విదేశంలో స్వదేశీయులు అల్లరి చేయడానికి ప్రయత్నించి నందును విచారం.

లండన్‌లో జరిగిన బహిరంగ సభను 140 భారతీయ సంస్థలు ఏర్పాటుచేసినవట. దానికి అతిథిగా శ్రీ మొరార్జీ దేశాయి హాజరయ్యారు. ఆ సభలో వున్న నక్సలైట్లు ఆయనపై నారింజ కాయలు విసరివేయడం, "మొరార్జీ దేశాయ్ ముర్దాబాద్" అని నినాదాలు చేయడం జరిగింది. ఈ సంఘటన భారతీయులవల్ల, భారతదేశంవల్ల విదేశాలవారిలో చులకనభావం కలిగించక తప్పదు.

ఇంతేకాదు. ఇప్పుడిప్పుడే ఇండియాలో నక్సలైట్ల విషయంలో కొంత సానుభూతి దృక్పథం పొడచూపుతున్నది. ఆత్యయిక పరిస్థితి కాలంలో వారిని పోలీసులు పెట్టిన చిత్రహింసలు, కొందరి విషాతకంగా వధించిన తీరు కథలు కథలుగా బయటపడుతున్నాయి. నక్సలైట్లు ఎన్నో ఘోర నేరాలు చేసి వుండవచ్చు. కాని, వారిని మంచి మార్గానికి - తీసుకురావడానికిగాను అంతే ఘోరంగా, లేక అంతకంటె రాక్షసంగా హింసించడం తగునా అన్న మీమాంస ప్రజలలో రేకెత్తుతున్నది. నాగరిక ప్రభుత్వంగా, ప్రజాస్వామిక ప్రభుత్వంగా తన్ను తాను వర్ణించుకునే ప్రభుత్వం నేరస్థుల పట్లనైనా నరే ఇంత అమానుషంగా, పైశాచికంగా ప్రవర్తించడం ఎలా జరిగిందని ప్రజలు విస్తుపోతున్నారు.

మరొక వింత కొత్తగా అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం కూడా నక్సలైట్ల పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్నది. విజ్ఞానికి వారిలో ఎటువంటి కేసులు లేనివారిని, ఏళ్ళ తరబడి విచారణ లేకుండా కారాగారాలలో ప్రగ్గుతున్నవారిని, ముఖ్యంగా హింసాయుత విధానాన్ని విడనాడదలచినట్టు, ప్రజాస్వామిక పద్ధతులను అనుసరించనున్నట్టు ప్రకటించిన వారిని ఈసరికే విడిచిపెట్టి వుండవలసింది. ఈ మేరకు జనతా ప్రభుత్వం ఇంతకుముందే వాగ్దానం చేసింది. ఈ విషయంలో జరుగుతున్న జాప్యం బాధాకరమే.

అయినప్పటికి, లండన్‌లో ప్రధాని శ్రీ దేశాయిపట్ల నక్సలైట్ల ప్రవర్తన ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఏ ప్రభుత్వమైనా అధికారానికి వచ్చీరాగానే అన్ని సమస్యలను ఒక్కసారిగా పరిష్కరించలేదు. అందుకు కొంత వ్యవధిపడుతుంది. ఇట్టి వ్యవధిని ఇవ్వకుండా దేశంలో జైళ్ళలో వున్న వారిని వెంటనే విడిచిపెట్టాలని ఏనాడూ చేస్తూ లండన్ సభలో భారత ప్రధానిపట్ల అగౌరవంగా ప్రవర్తించడం నక్సలైట్లపై ప్రజల సానుభూతిని పెంపొందించదు. దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించడమే విప్లవతత్వం కాబోదు. ముఖ్యంగా మన నాయకులపట్ల ఏమి గౌరవాదరాలు మిగులుతుంది?

నిత్యసత్యాలు

నీతిపంచాలైన చిన్నదిగా. అనిత్యతకు మైన పుస్తకం అంజూ లేదు. బాగా వ్రాసినవి, బాగా వ్రాయనివి అని రెండేరకాలా పుస్తకాలు పుంటాయి.

—ఆస్కార్ వైల్డ్

తార్కుండే కమిటీ నివేదికపై న్యాయ విచారణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14—ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల హత్యల గురించి తార్కుండే కమిటీ నివేదికను గురించి విన్న రాజ్యసభలో ప్రస్తావిస్తూ ఈ విషయంలో న్యాయ విచారణ జరిపించ బలపిందని శ్రీ రాజ్ నారాయణ్ డిమాండ్ చేశారు. ఇది పార్టీ వ్యవహారం కాదని అయన స్పష్టం చేశాడు.

నక్సలైట్లను హత్య చేయడం, వారిని హింసించడం వంటి అక్రమాలు పశ్చిమ బెంగాల్, పంజాబ్ వంటి రాష్ట్రాలలో కూడా జరిగాయని శ్రీ భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) ఆరోపించారు.

మాజీ కాంగ్రెస్ శాసన సభ్యుని గృహదహనం

పంజాబ్‌లో దుండగుల చర్య

చండీగఢ్, జూన్ 15— కాంగ్రెసుకు చెందిన మాజీశాసనసభ్యుడు శ్రీ జె ఇందర్ సింగ్ గృహాన్ని ఈ నెల 12వ తేదీ రాత్రి ఎవరో దుండగులు తగులబెట్టిన దరిమలా అమృత్‌సర్‌లోని ప్రముఖ కాంగ్రెసు నాయకుల గృహాలకు గట్టి పోలీసు కావలాను ఏర్పాటుచేశారు.

శ్రీ సింగ్ గృహానికి దుండగులు నిప్పు పెడుతుండగా పోలీసులు చూస్తూ వూరుకున్నారని పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మొహిందర్‌సింగ్ గిల్ చేసిన ఆరోపణను అధికార ప్రతినిధి తిరస్కరించాడు.

కళాశాలలో విద్యార్థి సంఘాల పునరుద్ధరణ

వేసవి సెలవలు పూర్తయి పాఠశాలలు తెరిచారు. కొద్దిరోజులలోనే కళాశాలలు కూడా తెరుచుకుంటాయి. ఈ కొత్త విద్యాసంవత్సరం దేశంలో తద్దిన మార్పుల దృష్ట్యా కొత్త వాతావరణంలో ప్రారంభం కానున్నది. ఈ సంవత్సరం పరీక్షలు ఎన్నికల మూలంగా కొంత ఆలస్యంగా జరిగినా, తగిన తర్పీదు తీసుకోవడంవల్ల పరీక్ష ఫలితాలు ఆప్పి పకారంలోనే వెలువడుతున్నాయి. దీనివల్ల అంతకుముందు ఎంతో కాడుమారయిన విద్యాసంవత్సరం మళ్ళీ యథాస్థానంలోకి వచ్చి ఆప్పిన క్రమంగా జరగడానికి కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఎటువంటి కారణాలవల్లకూడా మళ్ళీ దారితప్పిన విద్యావ్యవస్థ, కార్యకలాపాలు ఒడుదుడుకులకు లోనకాకుండా పాఫీగా, క్రమబద్ధంగా పాగిపోవాలని ఆశిద్దాం.

దేశంలో అన్ని రంగాలలో వ్యాప్తి వాతావరణం పునరుద్ధరణ జరిగింది. వర్షయింగా ఏ విషయాన్ని గురించి అయినా సరే, ఎవరినయినా సరే విమర్శించగల పరిస్థితులు వచ్చాయి. అత్యయిక పరిస్థితి కాలంలో చెపిన పెద్ద బొరపొట్లలో వక్రితంపై అంక్షలు విధించి, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా చెప్పడం, తర్వు మూసుకోవడమేనని అనాటి నాయకులే బాహాటంగా ఒప్పుకొంటున్నారు. దేశ భద్రతను దిద్దుకోవలసిన ఈనాటి విద్యార్థులు కూడా మళ్ళీ వ్యాప్యయుక్తమైన వాతావరణంలోకి రావలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ పరిస్థితులు ఏర్పడ్డానికి మొట్టమొదట తర్కంగా విద్యాసంస్థలలో విద్యార్థి సంఘాలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఇది ఎంతో హర్షించదగిన విషయంగా కొందరు అభిప్రాయపడుతున్నా, ఇది కొన్ని కష్టనిష్టూలతో అమలుజరిపే తప్ప అపేర్ధాలకు దారితీస్తుందేమో వన్న కొందరి భయాందోళనలు కూడా కాగ్రత్తగా పరిశీలించవలసి వుంది. ఆత్యయిక పరిస్థితి తొలగించిన వెంటనే ప్రారంభమైన కొన్ని అలజడుల వల్ల విద్యాసంస్థలను మూసివేయవలసిన పరిస్థితులు ఎర్పడ్డాయని చూపి ఈ విధంగానే అంతటా కూడా జరుగుతుందేమోనన్న ఆందోళన వీరిలో కనపడుతున్నది. ఆత్యయిక పరిస్థితి ఎంత అసమర్థనీయమో, విద్యాసంస్థలు మూతపడేట్టు ప్రవర్తించే ఏ కొద్ది మంది 'విద్యార్థి నాయకుల' తర్కాలు కూడా అంతే అసమర్థనీయం. ఎవరో కొద్ది మంది తమసొంత ప్రయోజనాలకోసం అందరి మీద అంక్షలు విధించి, వ్యేభ్యము హరించడం ఎంత అసాంవదనీయమో, అలాగే రాజకీయ పార్టీల ప్రభావం వల్ల ఏ కొద్ది మంది విద్యార్థుల మిగతా వారందరికి అపరించి, వీరిరింది వారిని ఆదువులకి తీసుకుని వారి ఇష్టం వచ్చినట్టు విద్యాసంస్థలను నడిపించాలని చూడడం కూడా అంతే అసాంవదనీయం.

ఇంతకీ చాలామంది విద్యార్థుల్లో మా వారి తల్లిదండ్రులలో మా కవరిదే ఆందోళన పూర్వం మాదిరిగా విద్యావ్యవస్థలలో రాజకీయ పార్టీల ప్రాబల్యం పెరిగి తరుచు ఆందోళనలు తలెత్తి తదువు మీద శ్రద్ధవుండి తదువుకుంటామనే మంచి విద్యార్థులకు తగిన వాతావరణం లేకుండా చెడిపోతుం

మనవిద్యారంగం

దేమోనన్నది మాత్రమే. ఇలా జరిగిందండా తగిన కట్టుదిట్టాలు చేయవలసిన బాధ్యత ఆధికారులమీద ఎంతైనా వుంది. దానితోపాటు అందరి సహకారమూ కూడా ఎంతైనా అవసరం.

కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని యూనియన్ ప్రెసిడెంటులే బ్రిటిషు ప్రధానమంత్రులవుతారని ప్రతీతి. ఇందులో విశేషమేంవున్నా, దీని భావమేమంటే ఆ యూనియన్ ప్రెసిడెంట్ అయినవాడు అంతటి ప్రతిభావంతుడు పెంపొందిం చేసుకోవడానికి తగిన అవకాశం వుందని! అలాగే మన విద్యావ్యవస్థలలోని విద్యార్థి సంఘాలుకూడా విద్యార్థులందరికీ తర్కాటి అవకాశాన్నిచ్చేవిగా వుండాలి కాని, వారిని ఆ పదులకు తరిపీడు చేసే ట్రయింగు ప్రదేశాలు మాత్రం కాకూడదు. రాజకీయ పార్టీలన్నీ దేశ పురోభివృద్ధిని కాంక్షించే వయసే విద్యార్థులతోటికి ఎంతమాత్రం పొకూడదన్న ఒక "పెద్ద మనుష్యుల ఒప్పందం" చేసుకోవాలి. దీన్ని ఉల్లంఘించిన ఏ పార్టీ అయినాసరే అందరిచేత అంతరించాలి. ఈ తర్వ తీసుకువ్న తదుపరితనే విద్యార్థి సంఘాలు పునరుద్ధరించబడితే వర్వదా శ్రేయస్కరం. లేకపోతే ఎన్నో అనర్థాలకి దారితీయగల అవకాశాలు లేకపోలేదు.

విద్యార్థి సంఘాలు విద్యార్థులకు విపిధ రంగాలలోగల ప్రతిభను ఆభివృద్ధిచేసి రాజీంపుకుతీసుకురావడానికి దోహదమిచ్చే అవకాశాలు మాత్రమే వని అందరూ గుర్తించాలి. అందువల్ల వీటికి ఎన్నికలు జరిపి, దేశంలోని ఎన్నికల వాతావరణం ఇక్కడికి కూడా తీసుకురాకుండా వారి ప్రతిభను బట్టి "పిలిక్కు" చేసే విధానాన్ని ప్రవేశపెట్టడం మంచిది. ఇప్పుడు చాలామంచి పిలిచాలు వస్తున్నప్పుడు కొన్ని కళాశాలలో ఇటువంటి పద్ధతే ఆమలులో వుంది. ఎంతో సమర్థంగా కూడా ఇవన్నీ నడుస్తున్నాయి. విద్యావ్యవస్థలో ప్రజాస్వామ్యం అంటే సమర్థులైన విద్యార్థుల మిగతావారికి మార్గదర్శకులుగా వుండి నడిపించడమని విస్మరించకూడదు.

ప్రతి విద్యావ్యవస్థ క్రమశిక్షణ విషయంలో మాత్రం చిన్న "మిలిటరీ కంపోనెంటు"గా తయారుకావాలి ప్రతి విద్యార్థి ఒక సైనికుడుగా తయారు కావాలి. ఈ విద్యామైపుణ్యశిక్షణ ఎన్.సి.సి. ద్వారా ఇప్పుడు కొందరి విద్యార్థులకు అందుబాటులో వుంది, ఒక కాలేజీలోని క్రమశిక్షణ ఆ కాలేజీలోని ఎన్. సి. సి. క్యాడెట్ల సంఖ్యమీద ఆట్టి వుంటుంది. ఎంతమంది ఎక్కువగా వుంటే అంతబాగా వుంటుంది. ఈమధ్య మన రాష్ట్రంలో ఎన్.సి.సి. యూనిట్లసంఖ్య తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వింటున్నాం. ఇది ఎంతో ఆందోళన చెందవలసిన విషయం. ఎన్. సి. సి. మన విద్యా విధానంలో నిర్బంధంగా అందరికీ అమలు జరపవలసింది పోయి, ఇప్పుడున్న వాటిని కూడా తగ్గించడం శోచనీయం. ఆలాగే ఎన్.ఎస్.ఎస్.ను కూడా దాని విస్తృత ఎరది విద్యార్థులందరికి వాటి కార్యకలాపాల వరిధిలోకి నిర్బంధంగా తీసుకువచ్చినట్టయితే మన విద్యావ్యవస్థల రూపమే మారిపోగలదు. ఈ సంవత్సరం ఈ రెంటి విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకున్నట్టయితే విద్యార్థి సంఘాల పునరుద్ధరణ వల్ల విద్యార్థులకు ఎంతో మేలు కలగగలదు.

—శ్రీ అండవిల్లి సత్యనారాయణ

1977 జూన్ 15 బుధవారం	1977 జూన్ 16 గురువారం
శ్రీ ఏంగిరసామ సంవత్సర జ్యేష్ఠ శు॥ చతుర్దశి: రా॥ 8.21 రోహిణి: పూ॥ 7 వర్జ్యం: రా॥ 2.44 నుంచి 10.30 వరకు	శ్రీ ఏంగిరసామ సంవత్సర జ్యేష్ఠ అమావాస్య: రా॥ 10.22 రోహిణి ఉ॥ 5.37 వర్జ్యం: ఉ॥ 11.48 నుంచి 1.34 వరకు

చిత్రసీమ

"ఒకే రక్తం"

తల్లి తండ్రిని మాతమార్చి, తన అన్నను తమకు దూరం చేసి, తమ తలుంబాన్ని వీధిపాలు చేసిన వదినామణి విషకుంభం కూర్చిన కామ ప్రేమించాడనని తెలుసుకున్న క్షణాన ఒక ప్రేమికుడుగా, ఒక రాజకీయనాయకుడుగా అధికారిగా, తర్వాత అన్యాయానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞచేసిన కొడుకుగా అతడు ఏమి చేశాడు? అన్న ప్రశ్నకు సమాధానమే శ్రీవాణీ ఆర్ట్ కంబైన్స్ వారకం కింద ఎం. వి. సుబ్బారాజు సమర్పిస్తున్న "ఒకే రక్తం"



"ఒకే రక్తం"లో కృష్ణంరాజు, కె. విజయ, సత్యనారాయణ

కెమెరా, పర్సనల్ సెంటిమెంట్ ప్రధానంగా ఈ చిత్రంలో "నాకూ స్వాతంత్ర్యం మొచ్చింది" చిత్రం తదుపరి ప్రధానంగా కృష్ణంరాజు, జయప్రద నాయకానాయకులుగా నటిస్తున్నారు.

వి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంవహించిన ఈ చిత్రంలో వ్యవనారాయణ, ప్రభాకరరెడ్డి, నాగభూషణం కె విజయ, పండరీబాయి, గిరిబాబు మిగిలిన ముఖ్య కారాగణం.

మోదుకూరి జాన్సన్ సంభాషణలు, వర్మం వంగీకం వహించిన ఈ చిత్రం ఈ నెల 17వ అన్నపూర్ణ విడుదల కానున్నది.

వార్తలలోని వ్యక్తి

రైల్వే మంత్రి
శ్రీ మధుదండావతే

ఏ దర అయినా పెరుగుదల్లో తరుగుదల ఎరుగని ఈ కాలంలో 50 పైసలదరకు పెట్రోల్ రైలు ప్లాట్‌ఫారం టిక్కెట్టును 20 పైసలకు తగ్గించి కొత్త రైల్వే మంత్రి శ్రీ మధురామచంద్ర దండావతే మహారాష్ట్రలోని తరిత్రాత్మకమైన అహమ్మద్‌నగర్‌లో జన్మించారు. తీవ్రవాద స్వభావంగల ఈ నాయకుడు పూనాలో ఎం. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నారు.

చిన్ననాడే స్వాతంత్ర్యరాదాలు పొడమిన దండావతే 1942 లో "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొనడమే కాక, గోవా విమోచనోద్యమంలో ఒక పత్యాగ్రహబృందికి నాయకత్వం వహించారు కూడా. పయిత్ర మహారాష్ట్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీదండావతే 1969 లో భూసంస్కరణోద్యమంలో కూడా పాల్గొన్నారు.

1948లో సోషలిస్టుపార్టీలో చేరిన శ్రీ మధుదండావతే తదుపరి మహారాష్ట్ర పి.ఎస్.పి. కార్యదర్శిగా, అఖిల భారత పి.ఎస్.పి. కార్యదర్శిగా పనిచేశారు.

1970-71 లో శ్రీ దండావతే మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ పద్యుడుగా ఎన్నికైనారు. 1971లో ఆర్.ఎస్.పి. తరపున రాజాపూర్ నియోజకవర్గంనుంది లోక్‌సభకు ఎన్నికైనారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలలో కూడా అదే నియోజక వర్గంనుంది ఆయన లోక్‌సభకు ఎన్నికైనారు.

శ్రీ దండావతే 1971 జూన్ 14వ తేదీ వరకు కొంతకాలం విద్యార్థి కాలేజీ ప్రిన్సిపాల్‌గాను, సుప్రీమ్ కోర్టు ఫీజిక్స్ లాకి అడ్వకేటుగాను పనిచేశారు.

యుగోస్లావియా, ట్రినిడాడ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియా, లెబనాన్‌లలో పెక్కు దేశాలలో పర్యటించిన శ్రీ దండావతే గ్రామపరిపాలనం, గ్రామాభివృద్ధి రతన ప్రధాన వ్యాసంగాలు. మరి, ప్రొఫెసర్ తదుపరాజకీయ కార్యకలాపాలు పోషించిన అనేక గ్రంథాలు రచించారు. "ట్రెడిషన్ అప్ ఇండియన్ కమ్యూనిజం", గాంధీజీస్ ఇంపాక్ట్ ఆన్ ఇండియన్ పోలిటిస్ట్ థింకింగ్", "ఇన్‌ఫ్లూయన్స్ ఆఫ్ పోలిటిక్స్ పాలసీస్", "మిస్ ఆండ్ మిసరీ ఆఫ్ కాంగ్రెస్ పోలిటిక్స్" అన్నవి ఆయన రచనలలో ముఖ్యమైనవి.

ఈ పోషకుని వాయకుడి సంగీతమన్నా, పాటలన్నా మక్కువ ఎక్కువ.

శ్రీ దండావతే వయస్సు 59 సంవత్సరాలు:

—తుర్లపాటి

గోవా శాసనసభ స్పీకర్ ఎన్నిక

పనాజీ, జూన్ 14—గోవా అసెంబ్లీ స్పీకర్‌గా ఇండిపెండెంటు కానన పద్యుడు శ్రీ నారాయణ్ పుగ్రో విన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీమతి శశికళాకాకోద్కర్, కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎ. ఎన్. వాయక్, జనతాపార్టీ నాయకుడు డాక్టరు జాన్ డి సిక్వెరియాలు శ్రీ పుగ్రోను అభినందించారు.

శాసనసభ, పద్యుల గౌరవ ప్రతిష్టలను పరిరక్షించగలవని శ్రీ పుగ్రో ప్రతిజ్ఞ చేశారు.

తొలిసారిగా ఎన్నికైన పద్యుడు ప్రమాణ స్వీకారం చేశారు.

మరో ఇండిపెండెంటు పద్యుడు శ్రీ ఎం.ఎం. తివేలా డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

శ్రీ తివేలాకు 17 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి లియోవెల్డోకు 13 ఓట్లు లభించాయి. ఓటింగ్ రహస్యబ్యాలట్ ద్వారా జరిగింది.

గోవా శాసనసభలో 30 మంది పద్యులకు గాను 15 మంది ఎం. జి. పి. 10 మంది కాంగ్రెస్, ముగ్గురు జనతా పార్టీ, ఇద్దరు ఇండిపెండెంటు పద్యులు.

ప్రతిపక్షాలతో భుట్టో చర్చలలో ఇప్పటికీ ఏకీభావం కుదరని స్థితి

రావల్పిండి, జూన్ 14— గత వది రోజులలో ఎడుపార్టీ కలయికలో తర్పులు జరిపిన పాక్ రాజకీయ నంక్షోభ పరిష్కార మార్గంపై పాక్ ప్రధాని భుట్టోకు, ప్రతిపక్ష నాయకులకు ఏకీభావం కుదరవే లేదు.

నిన్నటి సమావేశం తదుపరి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తర్పులు ఇప్పుడు ఏదో ఒక నిర్ణయంపై కొనవలసిన ముఖ్యమైన ఘట్టంలో వున్నాయని ప్రధాని భుట్టో అన్నారు.

నేటి సాయంత్రం తిరిగి తర్పులు జరుగుతాయి. 'తది నిర్ణయం' జరుగగలదనే ఆశభావాన్ని వారు ఆశిస్తున్నారు.

తర్పులు రేపుకూడా కొనసాగే అవకాశం లేకపోలేదని అధికార ప్రతినిధి వివరించారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వం కొన్ని పత్రాలను నూనించిందని దానిపై వారు ఆభిప్రాయాలు వెల్లడించవలసి వున్నదని ఆయన అన్నారు.

పరిస్థితి సామరస్యంగా పరిష్కారం కుదిరగలదనే ఆశిస్తున్నామని, ఆయన అంతగా ఆశించడానికి ఆస్కారం లేదని ప్రతినిధి వ్యాఖ్యానించారు.

బస్సు చెట్టుకు ఢీకొనగా 16 మంది పోలీసులకు గాయాలు

ఉదకమండలం, జూన్ 14—ఎన్నికల డ్యూటీకై 27 మంది పోలీసులు, ఏడుగురు హోంగార్డులతో వెడుతున్న బస్సు వేడు ఒక చెట్టుకు ఢీకొనగా 16 మంది గాయపడ్డారు.

క్షతగాత్రులు మంది గుడలూరుకు బస్సు ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

తెలుగు దేశంలో శ్రీ అరవిందుని ఉపదేశాల వ్యాప్తి

విజయవాడ కేంద్రం కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 14— కృష్ణా, గుంటూరు జిల్లాలలో పనిచేస్తున్న శ్రీ అరవింద సొసైటీ కేంద్రాల సమావేశం 12వ తేదీన ఇక్కడ జరగనున్నది. మాతృశ్రీ శతజయంతి సందర్భంగా ఈ సమావేశం జరుగుతున్నట్లు ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ చెరుకువల్లి పట్టాభిరామయ్య చెప్పారు.

విజయవాడలోని శ్రీ అరవింద సొసైటీ కేంద్రం కార్యక్రమాలను వివరిస్తూ, అరవిందుని ఉపదేశాలకు అనుగుణంగా వ్యక్తి సంపూర్ణ వికాసానికి దోహదంచేసే విద్యాసంస్థను విజయవాడలో ప్రారంభించినట్లు శ్రీ పి. వి. కృష్ణారావు తెలిపాడు.

అరవిందుని, మాతృశ్రీ రచనలను సేకరించి ఒక గ్రంథాలయాన్ని కూడా ఏర్పరుస్తున్నారు. అరవిందుని రచనలను తెలుగులో ఆనువదించడంలో విజయవాడ కేంద్రం సభ్యులు శ్రీకర పులాకర వెంకట్రావు శ్రీ వి. శివరామశాస్త్రి, శ్రీ వి. చంద్రశేఖరం, శ్రీ సి. వాగేశ్వరిరావు తదితరులు క్లాసీయమైన కృషి చేశారని ఆయన చెప్పారు.

అరవిందుని రచనలు, ఉపదేశాలను తెలుగుదేశంలో బాగా వ్యాప్తిలోకి తేవడమే ఈ సంఘం పరమావధి అని శ్రీ పట్టాభిరామయ్య తెలిపారు.

ఎన్నికల విధి నిర్వహణలో పోలీసు మృతి

నాగపట్నం, జూన్ 14—విన్న ఇక్కడ ఎన్నికల విధి నిర్వహణలో వున్న ఒక పోలీసుపై బస్సులోగా, ఆయన మృతి చెందాడు.

నాగపట్నం పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన శ్రీ సెల్వరాజ్ (30) నిద్రలోనుంది ఇగా ఈ దుర్ఘటన సంభవించింది.

పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం వంపారు ఇక్కడి విన్న ఎన్నికలు జరిగాయి.

విశాఖపట్టణంలో అమ్మోనియా ఉత్పత్తికి లైసెన్సు మంజూరు

హైదరాబాద్, జూన్ 14—కేంద్రప్రభుత్వం కోరమాండల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ సంస్థకు విశాఖపట్నంలో ఏటా 118000 టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేసే శక్తి కలిగిన పరిశ్రమను నెలకొల్పడానికి విస్తరణ అనుమతిని ఉత్పత్తి శక్తిని 12680 టన్నులకు పెంచడానికి అనుమతి ఇస్తూ ఒక లైసెన్సు మంజూరుచేసింది.

ఉద్యోగులు, యాజమాన్యం మధ్య సుహృద్భావం

హైదరాబాదులో మంత్రి శ్రీ నరసప్ప ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 14— కర్మాగార పరిశ్రమాల మంత్రి శ్రీ కె. వి. నరసప్ప జూన్ 8వ తేదీన హైదరాబాదులో బి. ఎల్. ఎల్. ఎం. పోస్టు గ్రాడ్యుయేట్, డిప్లొమా విద్యార్థులకు ఉద్దేశించి స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ కార్మిక సంక్షేమ అధికారులుగా పదవి నిర్వహణలో కార్మికుల పట్ల మానవ మాత్ర దృక్పథాన్ని అమలపరిస్తూ ఉద్యోగులు, యాజమాన్యం మధ్య సహృద్భావం పెంపొందేందుకు పారిశ్రామిక శాంతి నెలకొనేందుకు కృషి చేయవలసిందిగా ఉద్బోధించారు. రాష్ట్రంలో మొట్టమొదటి పారిగా ఇటువంటి సంస్థను నిర్వహించి నందుకు మేనేజ్‌మెంట్‌ను అభినందించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ వంస్థ అధ్యక్షులు శ్రీ కె. యస్. ఆనంతరామను విద్యార్థులను ఆశీర్వదించి కార్మిక సమస్యలను మరింత న్యాయపథంలో పరిష్కరించడానికి తోడ్పడాలని సంబోధించారు. డైరెక్టర్ శ్రీ జి కామేశ్వరరావు అంతకు ముందు స్వాగతోపన్యాసం చేశారు.

విశ్రాంతికై షేక్ అబ్దుల్లాకు వైద్యుల సలహా

శ్రీనగర్, జూన్ 14 — షేక్ మహమ్మద్ అబ్దుల్లాకు గుండెపోటు వచ్చిన తదుపరి ఆయనకు ఎటీకిందిన వైద్యుల బృందం పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని సలహా ఇచ్చింది. ఈ బృందంలో ఢిల్లీ నుంచి విలిచిందిన ఇరువురు వైద్యులు కూడా వున్నారు.

72 సంవత్సరాల వయస్సుకల శ్రీ అబ్దుల్లా గత వారం రోజులుగా అస్వస్థతగా వున్నారు. గుండెలో నొప్పి వస్తున్నదని ఆయన విన్న ఉదయం ఎర్రాదు చేయగా, పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని ఆయనకు డాక్టర్లు సలహా ఇచ్చారు.

ఏలూరు కాల్వకు పడిన గండ్లు పూర్తిగా పూడ్చివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 14— ఏలూరుకాల్వ ఎడమ గట్టుకు పడిన గండ్లను పూర్తిగా పూడ్చివేసినట్లు, వీటిపరపరా యుద్ధప్రాతిపదికగా సాగుతున్నట్లు కృష్ణా తూర్పు డెల్టా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. వి రామిరెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

జూన్ ఆరవ తేదీన కాల్వ వర్షాలవల్ల పల్లపుకాలువకు పడిపోయిన గండి పడింది. వెంటనే పూడికపని ప్రారంభమైందని గత ఎదిమిదవ తేదీనాటికి కొంత మేరకు నీటి వరిపూర్తి పునరుద్ధరించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఎర్రిమ ఉమ్మిలేరుకాల్వ వద్ద 11వ తేదీన ఎడిన రెండవ గండిని పూర్తిగా పూడ్చివేసి, మదురూజుకే నీటిని విడుదల చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

కాల్వల వర్షాలవల్ల విడుదుర్కుకు నీటికొరత వమస్య ఉత్పన్నం కాలేదని, అందువల్ల కొన్ని పత్రికలలో పడినట్టు నీటి విడుదలలో వాస్తవం లేదని శ్రీ రామిరెడ్డి తమ ప్రకటనలో స్పష్టం చేశారు.

రాత్రీ గని కాల్పులలో మృతుల కుటుంబాలకు పరిహారం హెచ్చింపు

కేంద్ర హోంమంత్రి సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 14— మధ్యప్రదేశ్‌లోని డిల్లి రాత్రీ గనుల కార్మికులపై పోలీసు కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు చెల్లించే పరిహారాన్ని పెంచాలన్న సూచనను పరిశీలించడానికి హోంమంత్రి శ్రీ జరణ్ సింగ్ వేడు లోక్‌సభలో అంగీకరించారు.

కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీ మతి పార్వతీకృష్ణన్, తదితరులు పై సూచన చేశారు.

కాల్పుల సంఘటనపై సావధాన తీర్మానికి సమాధానం చెప్పిన అనంతరం ప్రశ్నలకు సమాధానంపై శ్రీ తరణ సింగ్ వైదిరంగా అన్నారు.

చిత్రాలలోని చిత్రాలు

రచన: రామ్ వాయిర్కర్



'కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయాభివృద్ధికి 70 శాతం కేటాయింపులు': శ్రీ చరణ్‌సింగ్ వెల్లడి

ఆగ్రా, జూన్ 13— కేంద్ర బడ్జెట్‌లో కనీసం 70 శాతాన్ని జనతా ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి కేటాయించగలదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్ తెలియజేశారు.

ఇక్కడికి 24 కిలోమీటర్ల దూరంలోని కిరావ్‌లో ఏర్పాటు చేసిన ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ వ్యవసాయాన్ని ఎంతగానో దెబ్బతీసిన పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ విధానానికి ఇది వ్యతిరేకమని ఆయన వివరించారు.

ఇండియా వంటి వ్యవసాయిక దేశంలో కాంగ్రెస్ పరిపాలన కాలంలో దాదాపు ఆహార ధాన్యాలను ఎగుమతి చేయలేకపోయిందని, ఫలితంగా 200 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసివచ్చిందని శ్రీ చరణ్ సింగ్ వివరించారు.

రాజకీయ పెన్షన్ పథకాన్ని రద్దుచేయడం గురించి ప్రస్తావిస్తూ, ఒక ఎకరం లేదా అంతకంటే తక్కువ భూమి కలిగివున్నవారికి నెలకు 100 రూపాయలు వరకు ఇవ్వడం జరిగిందని, కాగా ఎకరంలోపు భూమివున్న రాజకీయ బాధితులకు నెలకు 50 రూపాయలు ఇచ్చే విషయంపై నిర్ణయాన్ని గైకొనవలసి వుందని ఆయన చెప్పారు. పెన్షన్ కై వాగ్దానం చేసిన మొత్తం ఆరు కోట్ల రూపాయలు కాగా ఈ నిర్ణయంవల్ల అదనంగా సంవత్సరానికి 37 కోట్ల రూపాయలు అవ్వవలసుతుందని శ్రీ చరణ్‌సింగ్ వివరించారు.

20 సంవత్సరాలకుపైగా పార్లమెంటు సభ్యులుగా, లెజిస్లేటర్లుగా వున్నవారికి పెన్షన్ ఇవ్వాలని ఆయన అన్నారు.

హరియానాలో 150 మంది జనతా అభ్యర్థుల బహిష్కరణ

న్యూఢిల్లీ, జూన్ 13— హరియానాలో 100 మంది సిట్టింగ్ జనతా ఎమ్మెల్యేలు సహా 150 మంది అభ్యర్థులను పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నందుకు వారిని ఏడు సంవత్సరాల వరకు బహిష్కరించారు.

ఆ విధంగా బహిష్కృతులైన వారిలో హరియానా ఆర్థిక శాఖ మాజీ మంత్రి శ్రీ ఓమ్ ప్రకాశ్ చైనా, మాజీ ఫైదేమంత్రి శ్రీ హర్దారీ లాల్, శ్రీ రామ్ పియారా కూడా వున్నారు.

ఆఖరి క్షణంలో జనతా అభ్యర్థి చేసిన మోసం

జమ్మూ, జూన్ 13— ఉధంపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలో ఆఖరి నిమిషంలో జనతా పార్టీ అభ్యర్థి శ్రీ హరిరామ్ సైనీ పోటీ నుండి తప్పుకోవడం ద్వారా అభ్యర్థి శ్రీ శివచరణ్ గుప్తాకు (ఇండి) అనుకూలంగా ఉపసంహరించుకోవడంతో జనతా పార్టీ ఇరకాటంలో పడింది.

శ్రీ సైనీ, శ్రీ గుప్తా ఇద్దరూ జోగడ సంప్రదాయానికి చెందిన వారు.

14 అడుగుల పాము

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, జూన్ 14— ఇటీవల 14 అడుగుల పొడవుగల అరుదైన ప్రాణుపాముమ శ్రీకాకుళంలోనూ కలకలం సృష్టించింది. ఈ పాము వాగిళ్ళపురుగూడ గ్రామంలో శ్రీ. వుప్పాడ బాబయ్య, శ్రీ ఎం. తెన్నేటి ప్రభృతి గిరిజనుల సజీవంగా పట్టుకున్నారు.

దానిని హైదరాబాదులోని నెహ్రూ జూలాజికల్ పార్కుకు తీసుకు కలెక్టరు శ్రీ ఎన్. కె. ఎలారి ఏర్పాటు.

శ్రీ వారియర్ మృతికి లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 13— లోక్‌సభ మాజీ సభ్యుడు శ్రీ కె. కె. వారియర్ మృతికి పెదు లోక్‌సభ సంతాపం ప్రకటించింది.

శ్రీ వారియర్ ప్రముఖ సంఘసేవకుడని, కార్మిక నాయకుడని, పాత్రికేయుడని స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రస్తుతించారు.

ఆయనకు నివాళిగా సభ మరో రెండు నిమిషాలు మౌనం పాటించింది.

గ్రామీణ పరిశ్రమలకు కోటిరూపాయలు

రాజమండ్రిలో ఖాదీబోర్డు చైర్మన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జూన్ 13— రాష్ట్రంలో 1977-78 సంవత్సర కాలంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కోసం ఖాదీ బోర్డుకు కోటి రూపాయలు కేటాయించడానికి ఖాదీ కమిషన్ అంగీకరించినట్లు రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ వి. శ్రీరాములు వెల్లడించారు.

బోర్డు సమావేశానంతరం పత్రికా విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ, గ్రామీణ పరిశ్రమలకు ముణంగా 64 76 లక్షల రూపాయలు, గ్రామీణ పరిశ్రమలకు గ్రాంటుగా 11-25 లక్షల రూపాయలు, ఖాదీ ముణంగా 12 25 లక్షలు, ముణంగా 8.25 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు.

చేతివిదివారలు ఉత్పత్తిచేసిన వస్తువులను విక్రయించడానికి గాను హైదరాబాద్‌లో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఎంపోరియంను ఏర్పాటు చేయడం కోసం వచ్చే లక్షల రూపాయలను ఖాదీ కమిషన్ ఇటీవల మంజూరు చేసినట్లు శ్రీ శ్రీరాములు తెలిపారు. చేతివిని వారలను ప్రోత్సహించేందుకుగాను ప్రతి జిల్లాలో ఇటువంటి ఎంపోరియమ్‌లను నెలకొల్పనున్నట్లు ఆయన చెప్పారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల వస్తుకాలను విజయవంతంగా అమలు జరిపాలన్నదృష్ట్యా చేతి వివిధారలకు అవసరమైన ఆర్థిక సహాయం అందేటట్లు చూడడానికిగాను, "ఆక్కుడికక్కడే మంజూరుచేసి, విధులను వంపిజేసే" విప్లవ కార్యక్రమాన్ని బోర్డు రూపొందించిందని ఆయన చెప్పారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మమారు రెండు వందల మంది చేతి వివిధారలకు, పరిశ్రమల శాఖచే గుర్తింపు పొందిన సహకార సంఘాలకు ఆర్థిక సహాయాన్ని అక్కడికక్కడే మంజూరు చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రత్యేక ఉద్యమాన్ని కరీంనగర్, ఆదిలాబాద్, వి తా మామద్ జిల్లాలకు విస్తరించే కరీంనగర్ ప్రాంతంలో ఈ నెల 23, 24, 25 తేదీలలో, తదుపరి, నెల్లూరు ప్రాంతాలలో వచ్చే నెలలో రాష్ట్రంలో మిగిలిన జిల్లాలలో ఆగస్టు నెలలో ప్రత్యేక ఈ ఉద్యమాన్ని ప్రారంభించ మన్నట్లు చైర్మన్ తెలిపారు.

రాష్ట్రంలో ఖాదీ కమిషన్ వదువుతున్న పరిశ్రమలను రాష్ట్రఖాదీబోర్డుకు ప్యాదీసం చేయవలసిందిగా ఖాదీకమిషన్‌కు సూచించినట్టు, దానిపై నిర్ణయాన్ని ఎదుచుచూస్తున్నట్లు బోర్డు చైర్మన్ తెలిపారు.

ఖాదీ పంపుణ సక్రమంగా వనిచేయనందువల్ల వాటిని పునరుద్ధరించడానికి ఖాదీబోర్డు తగుచర్యలు గైకొంటుందని, ఈ విషయంలో రెండు నెలలలోగా ఒక పథకాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

కాకతీయ ఎం.ఎ., ఎం. కాం. ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు జూన్ 14 — కాకతీయ విశ్వవిద్యాలయంవారు కడవిన ఏప్రిల్‌లో నిర్వహించిన ఎం.ఎ మొదటి ఉర్మ్ వాణిగవ కోర్సు : 33

ఎం. ఎ. తెలుగు రెండవటర్మ్ : 281-32 33 34 35 36

ఎం. ఎ. తెలుగు నాలగవటర్మ్ : మెరిట్ ప్రకారం ప్రథమశ్రేణి.

146 (డిస్టింక్షన్) 47 50

ద్వితీయశ్రేణి: 148 49 151

ఎం. కాం.

వరంగల్లు, జూన్ 13— కాకతీయ విశ్వవిద్యాలయం వారు కడవిన ఏప్రిల్‌లో నిర్వహించిన ఎం. కాం. మొదటి, రెండు వాణిగవ ఉర్మ్ పరీక్షలలో ఈ కింద నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయారు:

ఎం. కాం. మొదటి ఉర్మ్ రెండవ పేపరు : 41

ఎం. కాం. రెండవ ఉర్మ్ : 241 నుంచి 69 వరకు

ఎం. కాం. నాలగవ ఉర్మ్ : ప్రథమ శ్రేణి మెరిట్ ప్రకారం:

168 శ్రీ ఎం. బ్రహ్మయ్య, 159 శ్రీ జి. వి. శివాపి ప్రసాది.

167 69 70 65 73 68 68 68

ద్వితీయశ్రేణి: 156 57 60 61 62 66 74

ఈ కింది నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను రెండవారి ప్రకటిస్తారు.

171 74

వచ్చే నెలలో 3-25 లక్షల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, జూన్ 13— వచ్చే నెలలో దేశంలో వినియోగం కోసం 3-25 లక్షల టన్నుల చక్కెరను భారత ప్రభుత్వం విడుదల చేసింది.

గత నెలలో 90 వేల టన్నుల లెవీ చక్కెరను విడుదల చేయగా ఈ నెలలో 1.2 లక్షల టన్నులను ప్రభుత్వం విడుదల చేసింది.

మార్కెట్‌లో చక్కెర ధరలు తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ నెలకంటే వచ్చే నెలకు లెవీ మొత్తాన్ని పెంచివ్వా ప్రభుత్వం విడుదల చేసిన ఒక ఎత్తికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

జనతాలో కాంగ్రెస్ లెజిస్లేటర్ల చేరిక సమస్య

ఈ నెల 15న సమావేశంలో పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13— ఇటీవల మంత్రివర్గం మంది రాజీనామా చేసిన శ్రీ భగవత్ సూర్యనారాయణ రాజుతో సహా కాంగ్రెస్ లెజిస్లేటర్లను జనతాపార్టీలో చేర్చుకొనడానికి సంబంధించి నిర్ణయం తీసుకొనే విషయం జనతాపార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ నెల 15న సమావేశమవుతుంది.

లెజిస్లేటర్ పార్టీ వాయకుల ఎన్నిక విషయం జనతాపార్టీ ఈ నెల 16న సమావేశమవుతుంది.

ఈ నెల 17న సమావేశం కానున్న అసెంబ్లీ కౌన్సిల్‌లో జనతాపార్టీ ప్రవేశ ప్రతిపక్షంగా ఏర్పడే అవకాశాలున్నాయి. 1980 దశకం తర్వాత గుర్తింపు పొందిన ప్రతిపక్షపార్టీ ఏర్పడడం ఇదే ప్రథమం. ప్రతిపక్ష నాయకునికి ముఖ్యమంత్రి ప్రత్యేక టెండినిచ్చినా మంత్రి హోదా ఇవ్వడం జరుగుతుంది.

గత ఏప్రిల్ నాలగవ వారీతో ముగిసిన అసెంబ్లీ సమావేశాల కాలానికి 288 మంది సభ్యులగాల అసెంబ్లీలో 248 మంది కాంగ్రెసువారు, 27 మంది జనతావారు వారు. ప్రధాన ప్రతిపక్షం కావడానికి అవుడు ఇద్దరు తక్కువయ్యారు. అనంతరి మరి ఎనుగురు కాంగ్రెస్ లెజిస్లేటర్లు జనతాలో చేరడంతో, దాని బలం 34కు పెరిగింది. అధికారికంగా ప్రతిపక్షంగా గుర్తింపు పొందడానికి ఈ సంఖ్య చాలు.

మద్రాసులోని "కళాక్షేత్ర" పురోగతి

మద్రాసు, జూన్ 14 — ఇక్కడికి సమీపంలోని "కళాక్షేత్రం" స్థాపించి ఇప్పటికి దాదాపు నలభై సంవత్సరాలైంది కళాక్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణీదేవి సంగీత, నృత్య కళలకు చేసిన విశిష్ట సేవకు ప్రతిగా ఆమెకు ఇటీవలనే ఎఫ్ డి ఇ. అవార్డు లభించింది. "కృషికిఁగ్గ ఫలితం" ఎప్పుడూ వుంటుందని ఆమె అభిప్రాయం.

ఇక్కడ తిరువాన్మియూర్‌లో ప్రకృతి సౌందర్యం వుట్టివడే నలభై హెక్టార్ల స్థలంలో కళాక్షేత్ర నెలకొనివున్నది. ఈ వంద్రలో ఎంతోమంది నృత్య, సంగీత కళాకారులు తయారైనారు. దుర్దినాలు ఆమభవిస్తున్న ఎంతో మంది కళాకారులకు కళాక్షేత్రం ఆశ్రయ మిచ్చింది.

ఎవిమిది మంది విదేశీయులతోసహా దాదాపు 112 మంది విద్యార్థులు ప్రస్తుతం ఈ వంస్థలో వృత్యం, వంగీతం నెర్చుకుంటున్నారు.

సంప్రదాయ నృత్యం, సంగీతంలో కళాక్షేత్ర సాధించిన విజయాలు తమలాంటి నాటి మించిపోయాయని శ్రీమతి రుక్మిణీదేవి "సమాదర్" విలేకరికి ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రస్తుతంవున్న స్థితికి కళాక్షేత్ర చేరుకుంటుందని కామకోటి, తన భర్త శ్రీ అరండేల్ కాని ఎన్నడు ఊహించలేదని ఆమె చెప్పారు.

"కళాక్షేత్రకు విశ్వవిద్యాలయం ప్రతిపత్తి కల్పించే విషయాన్ని మీరు హృషీకేశ్ స్తారా?" అని అడిగిన ప్రశ్నకు ఆయా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు సంబంధించిన విషయమని, అయినా ఈ విషయంలో అంత ఆత్రుత లేదని తెలిపారు. సంస్థ ఎన్నుకున్న విధానాలను స్వతంత్రంగా అమలుచేసుకోవడానికి అవకాశం కలిగించే విధంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తమ అభిప్రాయాన్నిచ్చిందని శ్రీమతి రుక్మిణీదేవి స్పష్టీకరించారు.

కళాక్షేత్ర కళాకారులు విదేశాలలో ఇచ్చిన ప్రదర్శనలు పలువురి మన్ననలు పొందాయని ఆమె అన్నారు.

భారతీయ కళలను ప్రస్తుతం పాశ్చాత్యులు అత్యంత శ్రద్ధాసక్తులతో కనుపరుస్తున్నారని ఆమె అన్నారు. కళాక్షేత్రం కృషిపట్ల తామంతో గర్విస్తున్నానని ఆమె వేర్కొన్నారు.

సంగీత విద్వాంసులైన 'పైగర్' వరదాచారి చిరిగిపోయిన దుస్తులతో కళాక్షేత్రానికి వచ్చారని, ఆయన జీవితమంతా కళాక్షేత్ర సేవలోనే గడుపుతున్నారని ఆయన అన్నారు.

భారత నృత్య, సంగీత సాంప్రదాయాలపై యూరప్, బ్రిటన్, అమెరికాలలో ఉన్నాసాలివ్వడానికి శ్రీమతి రుక్మిణీదేవి రేపు బయలుదేరుతున్నారు.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల కార్యదర్శి అరెస్టు

హైదరాబాదు, జూన్ 14— కడవిన గురువారం రాత్రి టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల జాతీయ సంఘం కార్యదర్శి శ్రీ ఎమ్. వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టుచేసినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నరసింహ్మారెడ్డి ఇక్కడ తెలియజేశారు.

ఈ అరెస్టు ఎందుకు జరిగింది. పోలీసులు ఆతనిని ఎక్కడి వుంచినది తెలియదని ఆయన చెప్పారు. ఈ సంఘటనపై జిల్లా అధికారులకు, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రికి ఫిర్యాదులు పంపినట్లు కూడా ఆయన చెప్పారు.

నాల్గవ మట్టంలో రెండు రాష్ట్రాలలో 50 శాతం పోలింగ్

న్యూఢిల్లీ, జూన్ 13— నాలగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలలో రేపు వివరి రౌండ్ పోలింగ్ ముగిసిన తర్వాత మధ్యాహ్నం మంది ఫలితాలు రావడం ప్రారంభమవుతుంది.

నేడు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో పోలింగ్ పూర్తయింది. రాజస్థాన్‌లో 84 స్థానాలు, మధ్యప్రదేశ్‌లో 126 స్థానాలలో పోలింగ్ జరిగింది. రెండు రాష్ట్రాలలోను 60 శాతం ఓట్లు పోలయినట్లు వార్తలు అందాయి.

ఈవారి వది రాష్ట్రాలు. కేంద్రపాలిత ప్రాంతాలలో 2298 సీట్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. అభ్యర్థుల మృతి కారణంగా ఏడు నియోజకవర్గాలలో ఎన్నిక జరుగలేదు.

తుది రౌండ్‌లో పోటీలో వున్న 8266 మంది అభ్యర్థులలోగాను బీహార్‌లో వంద స్థానాలకు 941 మంది, యు.పి. లో 109 స్థానాలకు 765 మంది, పశ్చిమ బెంగాల్‌లో 138 స్థానాలకు 737 మంది, తమిళనాడులో 114 స్థానాలకు 682 మంది, పుదుచ్చేరిలో 30 స్థానాలకు 181 మంది పోటీలో వున్నారు.

ఈ పారి పోటీలో మాజీ ముఖ్యమంత్రులు శ్రీ ఎం. కరుణానిధి (తమిళనాడు), శ్రీ ఎన్ డి తివారి (యు. పి.) శ్రీ ఎ.రామస్వామి పుదుచ్చేరి)వున్నారు.

ఈ ఎన్నికలలో మొత్తం వాటుగు కోట్ల మంది ఓటర్లు పార్టిసిపేట్ చేస్తున్నారు.

నేడు నాల్గవ పుట్టం పోలింగ్‌లో మధ్యప్రదేశ్‌లోని ఎనుగు స్థానాలలో పోలింగ్ మరుటుకుగా కొనసాగింది.

ఎం. పి. రాజస్థాన్‌ల లోని కొన్ని ప్రాంతాలలో పోలింగ్ ముందు వర్షంవల్ల వాతావరణం చల్లబడింది.

శ్రీ జయప్రకాశ్‌కు డయాలిసిస్ చికిత్స

బొంబాయి, జూన్ 13— శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు వెటి ఉదయం జస్లోక్ ఆసుపత్రిలో డయాలిసిస్ చికిత్స జరిగింది.

ఆయన వరిస్థితి వంతృప్తికరంగా వుందని ఆయన కార్యదర్శి తెలియజేశారు.

నేడు ఆయనను కలుసుకున్న వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ధరమ్‌పే ఖటావ్ వున్నారు.

గంగాజలాల సమస్యపై తిరిగిఇండో-బంగ్లాచర్చలు

—శ్రీ వాజ్‌పాయి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 13 — గంగాజలాల పంపిణీ సమస్యపై ఇండియా, బంగ్లాదేశ్ మధ్య మధురా భవిష్యత్తులో మరొక సారి చర్చలు జరుగుతాయని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. వాజ్‌పాయ్ తెలియజేశారు.

ఉభయదేశాలకు పరస్పర ప్రయోజనకరమైన పరిష్కారం తుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి హాజరై ఇక్కడికి తిరిగి వచ్చినపుడు విలేకరి ప్రతినిధులతో మాట్లాడుతూ, లండన్‌లో తాను ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, బంగ్లాదేశ్ అధ్యక్షుడు మేజర్ జనరల్ జియావుర్ రహమాన్‌తో మహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపినట్లు ఆయన వెల్లడించారు.

ఫరక్కా జలాలతోసహా ఇతర ప్రధాన ద్వైపాక్షిక సమస్యలపై చర్చలు జరిపట్లు ఆయన చెప్పారు.

ఇంతో-ఇరాన్ వంయుక్త ఆర్థిక వదుము తరుచుగా సమావేశం కావాలని, అవసరమైతే ఉన్నతస్థాయిలో వంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఇండియా-ఇరాన్ దేశాలు నిర్ణయం గైకొన్నాయి

లండన్ వెడుతూ ప్రధాని శ్రీ మొరార్జీ కైరాన్‌లో రెండు గంటలపాటు ఆగి వున్నపుడు, శ్రీ దేశాయ్, ఇరాన్‌రాజు మధ్య జరిగిన సమావేశంలో ఈ వైరుకు ఒక నిర్ణయం గైకొన్నాడు. ఈ సమావేశానికి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వాజ్‌పాయి కూడా హాజరయ్యారు.

ప్రధాని శ్రీ దేశాయ్ తనను ఎన్నుడైనా భోమ ద్వారా సంప్రతించవచ్చని ఆమ్ ఇండిన్ మంది తిరిగి వచ్చేటప్పుకు ఇరాన్ రాజు చెప్పినట్లు శ్రీ వాజ్‌పాయి తెలిపారు. ఎటు లింకేమి నెలకొల్పడం, రాజస్థాన్ కాల్వకు ఇరాన్ సహాయం, ఇరాన్‌కు గోధుమ, విద్యుత్ం ఆహారధాన్యాల పరివరా వంటి అంశాలపై ప్రధాని శ్రీ దేశాయ్, ఇరాన్ రాజు మధ్య చర్చలు జరిగాయి.

బ్యాంకు "వాడుకదారుల సేవ" అంశంపై వర్షాపు

హైదరాబాదులో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 14— వాడకం దారులకు సౌకర్యమైనంత మేరకు చక్కని సేవ చేయడమే కాకుండా, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ఆయా బ్యాంకుల యాజమాన్యవర్గాలపై ఎంతో వుందని బీడబ్ల్యూ బ్యాంకు ప్రాంతీయాభివృద్ధి మేనేజర్ శ్రీ జె యు. ప్రభు చెప్పారు.

మొన్న ఉదయం జూబ్లీ హిల్స్ కేంద్రంలో— 'వాడుకదారుల సేవ' అనే అంశంపై జరిగిన అయిదవ వర్క్‌షాపులో ప్రారంభోపన్యాసం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

వివిధ బ్యాంకు శాఖలలో వాడుకదారులు, తదితర వర్గాలకు చెందిన ఉద్యోగులున్న సమస్యలకు శాశ్వత పరిష్కారంకోసం ఈ వర్క్‌షాపు దోహదపడగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపులో వివిధ శాఖల మేనేజర్లను కొత్త పుంతలలో నడిపించడానికి చేయూతనివ్వాలని వాడుకదారుల సమస్యల పరిష్కారానికి వున్న నిధించితోనే సౌకర్యాలు కల్పించడానికి పాటుపడాలని ఆయన అన్నారు.

తొంతి మహీంద్రా సిండికేట్ బ్యాంకు శిక్షణా శాఖ డైరెక్టర్ శ్రీ యు ఎల్. రావు ప్రసంగించారు.

అనంతరం సికింద్రాబాదు సిండికేట్ బ్యాంకు మేనేజర్ శ్రీ బి.వి. బల్లేర్ వందన సమర్పణ చేశారు.

విజయపురిలో పోలీసుల ధాష్టీకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, జూన్ 14— నాగార్జున సాగర్‌డామ్ పూసరించెండింగు ఇంజనీరు కార్యాలయం ఇన్‌చార్జి పూసరించెండెంటు శ్రీ హోతా కామేశ్వరరావు తన బంధువు చనిపోయాడనే కెఐగ్రామ్‌వు ఈ నెల ఆరవ తేదీ రాయంత్రం అందుకొని, రాత్రి సైలాన్ కాలనీ ఉమ్మ స్టాండుకు వెళ్ళి బస్సులో భార్య దొరకని కొరకాన తిరిగి తెల్లవారుజామున మూడు గంటలకు తన వివాస గృహానికి తల్లి, పామమమోస్తున్న కూలివాళితోసహా తిరిగి వస్తుండగా రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులు ఆతని ఇంటి నుంచి ఎందుకు బొంగ అనే ఆరోపణతో దుర్భాషలాడి, కొట్టినట్లు తెలియవచ్చింది.

శ్రీ కామేశ్వరరావు తమ దొంగ మని కానని పోలీసు అధికారుల దగ్గరకు తనను తీసుకువెళ్ళవలసినదిగా ఎంత కోరినా ఆ పోలీసులు పెడచెవిన పెట్టారని ఈ అలజడికి ఎరిసర వివాసుల మేల్కొనిచెప్పగా వినకుండా వారిని కూడా దుర్భాషలాడారని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని స్థానిక డి. ఎస్. పి. శ్రీ ప. వెంకటరామనరసయ్యకు రిపోర్టు చేశాడు.

ఈ వంఘటనను స్థానిక ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అవమానంగా భావిస్తున్నారు.

గత ఆరు నెలలుగా ఈ ప్రాంతంలో విపరీతంగా దొంగతనాలు జరుగుతున్నా, పోలీసులు ఆపలు దొంగలను ఎట్టుకోలేదు. ఒక్క కేసును కూడా పరిష్కరించలేదు.

శ్రీ కామేశ్వరరావుపు అవమానపరచి కొట్టిన ఇన్సిడెంటు బాలీసు కానిస్టేబుల్సును వెంటనే సస్పెండ్ చేసి, డిస్మిస్ చేయవలసిందిగా కలెక్టరు శ్రీ జానారెడ్డి పోలీసు అధికారులకు ఆజ్ఞాపించారు.

ఓడుగుపుడి ఇరుసుపుర్మరణం
